

ప్రజాపక్షం/చింతలపాలెం : మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో శనివారం అరుదైన తెల్ల గుడ్లగూబ ప్రత్యక్షం అయింది.గుడ్లగూబ కాలు, రెక్క విరిగి కిందపడి ఉండటంతో గ్రామస్తులు వింతపక్షి అని చూసేందుకు తరలి వెళ్లారు. గ్రామస్తులు వెటర్నరి వైద్యునికి వద్దకు తీసుకెళ్లడంతో అతను చికిత్స చేశారు.అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అనిల్‌కుమార్‌కు తెల్ల గుడ్ల గూబను అప్పజెప్పారు.ఈ పక్షి ఎడారి ప్రాంతాల్లో మినహా దాదాపు ఎక్కడైనా కనిపిస్తుందని సాధారణ బార్న్ గుడ్లగూడ అని పిలుస్తారని వెటర్నరీ వైద్యుడు మధు తెలిపారు.

**అరుదైన తెల్ల గుడ్లగూబ ప్రత్యక్షం**


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 16 జూన్, 2024 | పేజీలు : 5


# సూర్యాపేట మున్సిపాలిటిలో రూ.100 కోట్ల అవినీతి



విచారణ జరిపించాలని కోరుతూ... కమిషనర్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్ల వినతి

మెయిన్‌లో..

# కెసిఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయం

- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో రూ. 10వేల కోట్ల అవినీతి

- అవినీతిని నుండి బయటపడేందుకు త్వరలో బిజెపిలో బిఆర్ఎస్ విలీనం

- రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/నూతనకల్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయమని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన పదేళ్ళ పాలనలో కేసీఆర్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కమిషన్ వేసి విచారణ చేపడుతుంటే దానిని వ్యతిరేకించడం సరైంది కాదన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో రూ. 10వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వం వేసిన కమిషన్‌ను రద్దు చేయాలని కేసీఆర్ అనడాన్ని ఆయన తప్పుపట్టారు. ఆయనకు అరెస్టు భయం పట్టి ఇలా మాట్లాడుతున్నారని చెప్పారు. ఫోన్ ట్యాంపరింగ్ చేసిన ప్రభాకర్ రావును కేటిఆర్ దగ్గరుండి అమెరికకు పంపారని అన్నారు. వీటన్నింటి నుండి తప్పించుకునేందుకు ఆయన త్వరలో బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలన్నింటిని తప్పక అమలు చేస్తామని చెప్పారు. ఆగస్టు 15లోపు రూ.2లక్షల రైతు రుణమాఫీ పూర్తి అవుతుందని చెప్పారు. ఆనాడు కేసీఆర్ దక్షణ తెలంగాణను చిన్నచూపు చూశారని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు నిదర్శనం అన్నారు.

## నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా నారాయణరెడ్డి



**ప్రజాపక్షం /నల్లగొండ :** నల్ల గొండ నూతన జిల్లా కలెక్టర్‌గా నారాయణ రెడ్డి బదిలీ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న కలెక్టర్ దాసరి హరి చందనను బదిలీ చేసి వికారాబాద్ కలెక్టర్‌గా పనిచేస్తున్న నారాయణరెడ్డిని నల్లగొండకు బదిలీ చేశారు. ఈయనకు గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా పని చేసిన అనుభవం ఉంది.

## సూర్యాపేట కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవర్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవర్‌ను నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యా ప్తంగా 20మంది కలెక్టర్లను బదిలీ కాగా వనపర్తి జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ఇతడిని సూర్యాపేటకు బదిలి చేయడం జరిగింది. ఇప్పటి వరకు సూర్యాపేటలో కలెక్టర్‌గా పని చేస్తున్న ఎస్ వెంకట్రావుకు ప్రభుత్వం ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు.

## నిబంధనలకు విరుద్ధంగా భవన కూల్చివేత సరికాదు



మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** అధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జాజు హోటల్ భవనాన్ని కూల్చివేయడం సరికాదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సద్దుచెరువు సమీపంలోని అధికారులు కూల్చివేసిన జాజు హోటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు జాజుహోటల్ భవన యజమాని గండూరి ప్రకాష్‌కు నోటీసులు ఇవ్వగా సంజాయిషి ఇచ్చిన కూల్చివేతకు పాల్పడం రాజకీయ కక్షలో భాగమే అన్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో భవనం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అనడం తరువాయి 3లో

# బక్రీద్ పండుగకు పటిష్టభద్రతా ఏర్పాట్లు

మెయిన్‌లో..



- చట్ట విరుద్ధంగా పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు
- పశువులను అక్రమ రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలి : జిల్లా ఎస్‌పి చందనా దీప్తి

## ఆలేరులో దొంగల హల్‌చల్



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణంలోని రామ్ శివాజీ నగర్, శాంతినగర్ కాలనీలలో దొంగలు శుక్రవారం రాత్రి మూడు ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. పట్టణంలోని కౌడ చంద్రయ్య ఇంట్లో తులంనర బంగా రం, 60 తులాలవెండి, అబ్బాసాయిలు ఇం ట్లో సుమారు లక్షనగదు, సంతోష్ ఇంట్లో రూ.35 వేల నగదు దొంగిలించారు. ఆలేరు పట్టణంలో ఒకే సారి మూ డు ఇండ్లలో దొంగతనం జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

## రఘునందన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/తిరుమలగిరి: బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి దూపాటి అంజలి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు దూపాటి రవీందర్, నాయకులు యాకుబ్ నాయక్, మోడేపు సురేందర్, వీరన్న, దేవా, శ్రీను, వీరయ్య, మద్దెల చిన్ని, మల్లేష్, త్రిశూల్, చారి, పాల్గొన్నారు.

## ఆలయంలో మాసకళ్యాణోత్సవం



ప్రజాపక్షం/అనంతగిరి: మండల కేంద్రంలోని పురాతనమైన శ్రీరఘుథస్వామి ఆలయంలో శనివారం మాసకళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు, రాఘు వచార్యులు, అఖిల్ కుమార్‌లు ఘనంగా నిర్వహించారు.కొండపల్లి కిషన్‌రావురాణి దంప తులు కళ్యాణోత్సవ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు.కార్యక్రమంలో కొండపల్లి వాసు,కక్కిరేణి రామారావు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శంభిరెడ్డి, ఓరుగంటి రమేష్, గరిడేపల్లి ఉపేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలు కల్పించడమే కళాశాల ధ్యేయం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించడమే విజేత కళాశాల ధ్యేయమని కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ అన్నారు. శనివారం పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో ఎంఎన్ఎస్ ల్యాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలలో 25 మంది ఇంటర్మీడియట్ విద్యార్హతతో రాగా 19మంది సెలక్ట్ అయ్యారని, అదేవిధంగా 16 మంది డిగ్రీ విద్యార్హతతో రాగా 14 మంది సెలక్ట్ అయ్యారని, వారికి నియామకపత్రాలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులుకె.మధు,పి.స్వామినాయక్, డి.బాలాజీ పాల్గొన్నారు.

## భట్టికి శుభాకాంక్షలు తెలిపిన కేశవులు

ప్రజాపక్షం/నల్లగొండటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మా జ్యోతిబాపూలే, అంబేద్కర్ స్ఫూర్తితో వారి ఆశయాల కనుగుణంగా పనిచేస్తూ పేద ప్రజల మెప్పు పొందుతున్నారని చెప్పారు. మరిన్ని విస్తృత కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ప్రగతి బాట పట్టించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, ఎండి ముజాహిద్, మెండు అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా శనివారం హైద్రాబాద్ లో భట్టి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలు నాయక్ పుష్పగుచ్ఛం అందజేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రంథాలయ పుస్తకాలతో రీడింగ్ సామర్థ్యం పెంచుకోవచ్చు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : విద్యాభివృద్ధికై గ్రంథాలయ పుస్తకాల ద్వారా రీడింగ్ సామర్థ్యం పెంచుకోవచ్చని ప్రథమ్ సంస్థ రాష్ట్ర ప్రోగ్రాం అధికారి మంగళగిరి సుధాకర్ అ న్నారు.శనివారం మండలంలోని శ్రీనివాసపురం ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లి దండ్రులు, విద్యార్థులు,ఉపాధ్యాయకులకు సంస్థ ప్రతినిధులు విద్య యొక్క ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లా డుతూ రాష్ట్రంలోని పది జిల్లాల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.ఉపాధ్యాయులు సంస్థ కోఆర్డినేటర్ల ఆవశ్యత వివరిస్తూ వారి యొక్క సలహాలు, సూచనలు పాటిస్తూ విద్యార్థులు చదువులో బాగా రాణించి మంచిపేరు తెచ్చు కోవాలని సూచించారు. ప్రథమ్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్‌లు అనసూర్య,స్వరూప,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,మంజుల, చిక్కుళ్ల గోవిందు, రామ మూర్తి, జానీబేగం,రవికిషోర్,వేణు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చేయాలి



ప్రజాపక్షం/కోదాడ : ప్రైవే ట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చేయాలని, గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని యువజన సం ఘాల జిల్లా కన్వీనర్ జె.నర సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సుందరయ్యభవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు పాఠశాలలో అమ్మకాలు కఠిన చర్యలు తీసుకోవా లని, అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పాలన్నారు. సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు. ప్రైవేట్ స్కూళ్ల బస్సులపై నిఘా ఉంచాలని, పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బంది లేక విద్యార్థులచే పనులు చేయిస్తూ ఇబ్బందులకు పాల్పడుతున్నారు. ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్ట్‌ను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలను వెంటనే తనిఖీ చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. సమావేశంలో జైసాయి,నాగరాజు, నవీదీప్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు ప్రణాళికబద్ధంగా లక్ష్యాలను సాధించుకోవాలి



ప్రజాపక్షం/కోదాడ: విద్యార్థినులు ప్రణాళికబద్ధంగా లక్ష్యాలను సాధించుకోవాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గాంధీ అన్నారు.శనివారం కళాశాలలో సిఎస్ఈ తృతీయ సంవత్సరం విద్యార్థినులుఫైనలియర్ విద్యార్థినులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఫైనలియర్ పూరైన విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను సాధించి జూనియర్లు మార్గదర్శకంగా నిలవాలన్నారు ఏస్థాయిలో ఉన్న కళాశా లను,అధ్యాపకులను విస్మరించవద్దన్నారు. ఉన్నత లక్ష్యాలకు చేరుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.కళాశాల అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థినులను ఆదర్శంగా తీసుకుని జూనియర్ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కళాశాల యాజమాన్యం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులనుఅలరించాయి. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరక్టర్ సిహెచ్ నాగార్జునరావు, ఏవో కృష్ణారావు,హెచ్‌వోడి స్రవంతి, అధ్యాపకులు బాలాజీ, దేవి,అరుణ, పాల్గొన్నారు.

# న్యాయం జరిగేదెన్నడు?




ప్రజాపక్షం/నందికొండః నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ జెన్ కో పోస్ట్ ఆఫీస్ లో సేవింగ్స్, ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్ల రూపంలో ఖాతాదారులు దాచుకున్న కొటిన్నర నగదును గత డిసెంబర్ 2023 న సబ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ తన హస్త లఘు వాన్ని ప్రదర్శించి తమ డబ్బు మాయం చేసి నేటికీ ఆరు నెలలు గడుస్తున్నా తమ డబ్బును ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పోస్టల్ ఖాతా బాధితులు శనివారం పోస్ట్ ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పోస్టల్ బాధితులు మాట్లాడుతూ నగదు మాయమైన విషయంపై పోస్టల్ అధికారులు విచారణ చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా పై స్థాయి అధికారుల నుంచి తమకు ఎటువంటి హామీ లభించకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నామని కొంతమంది భాదితులు తీవ్ర మనస్థాపానికి గురై గుండెపోటుతో మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత పోస్టర్ అధికారులను నగదు విషయమై అడిగితే మీ ఖాతాలో డబ్బులు వస్తాయి మేము అది చేస్తున్నాను. ఇది చేస్తున్నామని మాయమాటలు చెబుతూ మమ్మల్ని మభ్యపెడుతున్నారని, సొమ్ము పోయి ఆరు నెలలు గడుస్తున్నా కూడా అటు ప్రభుత్వము ఇటు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఇకనైనా పోస్టల్, పోలీస్ ఉన్నత వర్గాలు జోక్యం చేసుకొని త్వరగా తమకు న్యాయం చేయాలని, లేనియెడల తీవ్రమైన ఆందోళనలు చేపడుతామని ఖాతాదారులు హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/మిర్యాలగూడ: ఈనెల 18, 19, 20 తేదీల్లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి నియోజక వర్గ కన్వీనర్ ఎండి.సయ్యద్‌లు అన్నారు. శనివారం పట్టణంలో కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు. పాలకులు మారుతున్నా దళితుల తలరాత మారడం లేదని అన్నారు. అగ్రకుల ఆదిపత్యంతో దళితులు అణచివేతకు గురవుతున్నారని అన్నారు. దళితుల్లో ప్రశ్నించే చైతన్యాన్ని కలిగించేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బంటు బుచ్చయ్య, వల్లపట్ల సుధాకర్, జిల్లా సుధీర్‌కుమార్, శ్రీను, నగేష్, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## తండు సైదులు గౌడ్ సేవలు మరువలేనివి



ప్రజాపక్షం/మాడుగుల పల్లి : నల్లగొండ నియోజకవర్గం తిప్పర్తి మండలం పరిధిలోని తిప్పలమ్మ గూడెం గ్రామానికి చెందిన చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తిప్పర్తి మాజీ జడ్‌పిటిసి డాక్టర్ తండు సైదులు గౌడ్ జన్మదినం సందర్భంగా మాడుగుల పల్లి మండల కేంద్రంలో పాల్వాయి సాగర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణా సంచాలు కాల్చి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండు సైదులు గౌడ్ చంద్రం ఫౌండేషన్ పేరుతో ఎంతోమంది పేద వారికి సహాయ సహకారాలు అందిస్తూ పేద ఆడ పిల్లల పెళ్లిలకు పెళ్లి కానుకగా తనవంతు ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పనస మహేష్ గౌడ్, కామల్ల శ్రీనివాస్, తాళ్లమల్ల విజయ్, రమేష్, నగేష్, కోటేష్,వెంకటేష్, వీరబోయిన లింగయ్య, ఎస్.కె రహీం, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి కారు బోల్తా..తప్పిన ముప్పు..



ప్రజాపక్షం/నందికొండః శనివారం తెల్లవారు జామున 3 గంటలకు టిఎస్10ఎఫ్ జి 5637 నెంబరు గల కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీ సత్యనారాయణ స్వామి ఆలయ మూల మలుపు వద్ద చోటు చేసుకుంది. అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ నుంచి గుంటూరు వైపు వెళుతున్న కారు స్థానిక సత్యనారాయణ స్వామి ఆలయ సమీపంలో మూలమలుపు వద్ద వేగంగా రావటంతో అదుపుతప్పి బోల్తా పడిందని ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయినట్లు క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని వారు తెలిపారు.ఈ ప్రమాదంలో కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసం అవటంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు తృటిలో ప్రాణాలతో బయటపడటం విశేషం.

# ఎంజియూలో సజావుగా సాగిన పిహెచ్‌డి ప్రవేశ పరీక్ష



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలం పరిధిలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మొట్టమొదటిసారి నిర్వహించిన పిహెచ్‌డి ప్రవేశ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించ్చినట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి తెలిపారు. వివిధ సబ్జెక్టుల్లో పిహెచ్‌డి చేరేందుకు 399 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 334 మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. ఆర్ట్స్ కళాశాల కేంద్రంగా జరిగిన పరీక్షను రెండు విడతలుగా నిర్వహించారు. బిజినెస్ మేనేజ్మెంట్ లో 149, బయోటెక్నాలజీ 19 , కామర్స్ 81, కెమిస్ట్రీ 37, బయో కెమిస్ట్రీ 7, సైన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ 43, మ్యాథమెటిక్స్ లో 29 హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష ప్రాథమిక కీ నో 21 జూన్ విడుదల చేయనున్నట్లు, తుది కి ను జూలై 2న విడుదల చేయనున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి తెలిపారు. పరీక్ష నిర్వహణపై అభ్యంతరాలు జూన్ 26వ తేదీ లోపు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ లో తెలియపరచవచ్చునన్నారు. పరీక్ష నిర్వహణను రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి, ఓ ఎస్ డి ఆచార్య అంజిరెడ్డి, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సూపరింటెండెంట్ కె.అరుణప్రియ పర్యవేక్షించారు.

# ఫిట్నెస్ లేకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను నడపవద్దు

## ఎంవీఐ వీరస్వామి




**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఫిట్నెస్ లేకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను నడపవద్దని ఎంవీఐ వీరస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్టీఏ కార్యాలయంలో స్కూల్ బసుసల ఫిట్నెస్‌ను ఆయన పరీక్షించి మాట్లాడారు. మిర్యాలగూడ రవాణాశాఖ పరిధిలో 230స్కూల్ బస్సులు ఉండగా ఇప్పటివరకు 165 బస్సులకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయడం జరిగిందని, మిగిలిన 65 బస్సులు ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందలేదన్నారు. ఫిట్నె స్ లేని బస్సుల్లో విద్యార్థులను తరలిస్తే అట్టి బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు.స్కూల్‌బస్సు డ్రైవర్‌హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రైవర్ రోడ్డు నియమాలను పాటించాలన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం /చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామానికి చెం దిన యాకారి భావనకు శనివారం రోజున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష రూపా యల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్‌కు సమీపంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో డిగ్రీ పూర్తి చేసుకొని ప్రతిష్టాత్మకమైన కాశిపూర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ కళాశాలలో సీటు సాధించిన భావనను కోమటిరెడ్డి, కలెక్టర్ హరిచందనలు అభినందించారు. భవిష్యత్తులో విద్యావసరాల కోసం ఆయన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉన్నతమైన లక్ష్యాలను సాధించి సుస్థిరమైన స్థానాన్ని జీవితంలో అందుకోవాలని సూచించారు.

# ఆపదలో ఉన్నా అన్న ఉన్నాడనే భరోసానే కిషన్ నాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ :** పార్టీలు వేరైనా ప్రజల బాగోగులు పట్టించుకుని ఆపదలో ఉన్నవారికి నేనున్నాననే అభయం అందించడమే ఆయన నైజంగా గత కొన్ని సంవత్సరాలుగా దేవరకొండ ప్రజలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారు. దేవరకొండ నియోజక వర్గానికి చెందిన బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్.శనివారం దేవర కొండ మండలంలోని గన్యా నాయక్ తండాకు చెందిన నేనావత్ శంకర్ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ లోని ఓవైసీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న శంకర్ నాయక్‌ను కిషన్ నాయక్ శనివారం పరామర్శించారు.శంకర్ నాయక్ ఆరోగ్యపరిస్థితిని గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శంకర్ నాయక్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాలయను ఆర్థిక సహాయం అం దజేశారు.ఇలాగే నియోజకవర్గంలో ఆపద వచ్చినా కిషన్ నాయక్ తలుపు తడితే సాయం అందుతుందనే భరోసాను నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించారు. కిషన్ నాయక్ గతంలో సైతం నియోజకవర్గంలో గుళ్ళ నిర్మాణానికి,ఆపదలో ఉన్నవారికి సాయం అం దించారు. వినాయక చవితి సందర్భంగా నియోజకవర్గంలో వందలాది గ్రామాల ప్రజలకు పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేశారు. సేవ తప్త హృదయంతో నియోజకవర్గ ప్రజల్లో ఆపదోస్తే కిషన్ నాయక్ ఆదుకుంటాడనే భరోసాను కల్పిస్తున్న తీరును ప్రజలు అభినందిస్తున్నారు.

# వసంత మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** హైద్రాబాద్ మియాపూర్‌లో నడిగడ్డ తండాకు చెందిన బానోతు వసంతను అత్యాచారం చేసి హత్య చేసిన నిందులను తక్షణమే గుర్తించి ఉరిశిక్ష విధించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బతుకుదెరువు కోసం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌కు చెందిన వసంత గత 20 రోజుల క్రితం హైద్రాబాద్ మియాపూర్‌కు కూలీ పనులకు వచ్చారన్నారు. ఇంటి నుంచి దుకాణం దగ్గరకు వెళ్లి 12ఏండ్ల మైనర్ బాలికను అత్యాచారం చేసిన అనంతరం ఆనవాళ్లు కనపడకుండా దహనం చేయడం దుర్మార్గమన్నారు. బాలిక ఆచూకి కోసం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. నిత్యం గిరిజనులపై ఏదో ఒక చోట దాడులు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుం డా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మక్లనాయక్, శంకర్, హరి, కోట్య, మోతిలాల్, జమ్ల, గోపి, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం : నిందితుడిని ఉరితీయాలి

## జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికలను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసిన నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్య దర్శి దేవరం మల్లీశ్వరీ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో బాలికను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని ఉరితీయాలని జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వ ర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మల్లీశ్వరీ అభంశుభం తెలియని ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలన్నారు. అత్యా చా రానికి గురైన బాలిక కుటుంబానికి న్యాయం చేసి నిందితుడిని వేగవంతం గా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు ఎవరూ పాల్పడకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత, షేక్ రేష్మా,షేక్ మీరా,ఇందిరాల సంధ్యా,జడవెంకట మ్మ, జడ లక్ష్మీ ,షేక్ మీరా, కుర్రి వీరమ్మ, మునగ మంగమ్మ,పుల్లమ్మ,సోమగాని తిరుపతమ్మ,అమరబోయిన వీరమ్మ,రాపర్తి మంగమ్మ, కోటేశ్వరీ, పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

## ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



ప్రజాపక్షం /కొండమల్లెపల్లి: కొం డమల్లేపల్లి మండలం కేంద్రంలోని ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రజా భవన్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థి క, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్య నాయక్, నరేష్, పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా

# భవన కూల్చివేత సరికాదు

(మొదటిపేజీ తరువాయి)




హాస్యాస్పదం అన్నారు. చెరువు కట్ట కంటే ఐదారు ఫీట్ల ఎత్తులో భవనం ఉందని అన్నారు. దీని వల్ల ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. అధికారులు నిబంధనల ప్రకారం పని చేయాలే కాని దారినపోయే దానయ్య చెప్తే కూల్చడం ఏమిటని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు ఈ విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, నాయకులు వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్, మద్ది శ్రీనివాస్, బూర బాలసైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కేసు నమోదు చేయండి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/మునుగోడు** మునుగోడు మండలంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి భూ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని తాహశీల్దార్ నరేందర్‌కు మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం మునుగోడు మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికులు చండూరు రోడ్లో సర్వేనెంబర్ 78లో చేనేత సహకార సంఘానికి కేటాయించిన భూమిలో కొందరు వ్యక్తులు తమ పేరు మీద అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎంఎల్‌ఏ తహశీల్దార్‌కు ఫోన్ లో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూములను సర్వే చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులపైన చట్టపరమైన కేసులు పెట్టాలని ఎంఎల్‌ఏ తహశీల్దార్‌కు ఆదేశించారు.

# అర్బన్‌కాలనీ అభివృద్ధి కృషి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణ అర్బన్ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక అర్బన్ కాలనీలో మురికి కాల్వను ఆయన పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ రూ.24 లక్షలతో మురికి కాల్వ పను లు చేపట్టుటకు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కాల్వ పూర్తి అయితే అర్బన్ కాలనీలో ఉన్న మూడు వార్డుల మురికి కాల్వ సమస్య తీరుతుందన్నారు. పనులు చేపట్టడం కోసం చర్యలు తీసుకుంటామని చైర్మన్ అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్,రాజు, బాలు, గౌస్, సం దీప్,నర్సిరెడ్డి, మున్సిపల్‌ఏఈ కొండల్‌రావు,కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

# సిరిపురంలో ఆకట్టుకున్న వైద్య సేవలు

ప్రజాపక్షం/ రామన్నపేట: మండలంలోని సిరిపురం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. యశోద ఆసుపత్రి హైద్రాబాద్ మేనేజర్ వాసు కిరణ్‌రెడ్డి క్యాంపు కోఆర్డినేటర్ శ్రీధర్, కార్డియోలాజి డాక్టర్ జయసాయి ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రతిభ, గైనిక్‌జనరల్ డాక్టర్ సంతోష్, డెంటల్ డాక్టర్‌సమీర్, జనరల్ ఫిసియన్ డాక్టర్ నితిన్‌చంద్రలు పాల్గొని షుగర్, బ్లడ్, బీపీ తదితర రోగాలకు చెకప్ చేశారు. రక్త దాన కార్యక్రమం నిర్వహించి 48 యూని ట్ల రక్త సేకరణ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పున్నా లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీల మండల పోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్య




క్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, భిక్షంరెడ్డి,నర్సిరెడ్డి, డాక్టర్ రాములు, అనిత, నిర్మల, సైదులు శ్రీను, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ రెడ్డి,భాస్కరాచారి, శంకరయ్య, వెంకటేష్, గోవర్ధనచారి, అనంతరెడ్డి, భాస్కర్‌రావు, సూర్యనారాయణ, విజయనందం, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కఠినంగా శిక్షించాలి



ప్రజాపక్షం/మోత్కూర్ :ఆరేళ్ళ చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగున్ని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠినంగా శిక్షించాలని, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌బాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఆరేళ్ళ చిన్నారి అత్యాచారం చేసి, హత్య దుండగున్ని కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై రోజు, రోజుకు అత్యాచారాలు, అఘాయిత్యాలు, పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలపై చిన్నారులపై జరిగేఇటువంటిఘటనలుపునరావృతం కాకుండా ఉరి శిక్షలు అమలు చేయాలని అన్నారు. నేరాలను నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి, బీసీ సంఘం నాయకులు చెరుకు ఉప్పలయ్య, చిలుకమర్రి రాము, కురిమిళ్ల నరేష్, అంబటి విజయ్‌కుమార్ రాకేష్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రసాదుకు అభినందన

ప్రజాపక్షం/ఆలేరు : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను హైదరాబాదులోని వారి నివాసంలో ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేసి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సాయికుమార్ జన్మదినం

ప్రజాపక్షం/ రామన్నపేట: కాంగ్రెస్ నాకుడు కూనూరు సాయికుమార్ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాల కిషన్, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, అక్రమ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్‌బ్యాంకు ఎన్నికల అభ్యర్థుల జాబితా



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన పాలక మండలి కోసం ఈ నెల 21న జరగనున్న ఎన్నికల్లో పోటీచేసేందుకు మొత్తం 49మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా పరిశీలనలో ఐదుగురు తిరస్కరణకు 17మంది ఉపసంహరణ చేసుకోగా తుది జాబితా ప్రకారం 26 మంది ఎన్నికల బరిలో నిలిచారని ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు చైర్మన్‌తో సహా 9 మంది డైరెక్టర్లు ఉండే మండలి కోసం పోటీపడే అభ్యర్థులు ఎస్సి, ఎస్టీ కేటగిరిలో ఒక డైరెక్టర్లకు గాను ఇద్దరు కొండమడుగు ఎల్ల స్వామి, పోవానం శ్రీనివాస్, ఇద్దరు మహిళ డైరెక్టర్స్‌కుగాను ముగ్గురు కడవేరు కవిత, కర్నాటి భార్గవి, గుండు కావ్య, జనరల్ కేటగిరి 6గురు డైరెక్టర్లకుగానూ 22మంది పోటీలో నిలిచారు. వీరిలో మాజీ చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం, తడక రమేష్, సురేపల్లి రమేష్ ప్యానెల్ అభ్యర్థులు పోటాపోటీగా తమ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. పోటీలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. 21న స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉదయం 7 గంటల నుంచి మ 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనునట్లు మధ్యాహ్నం 3 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పూర్తైన అనంతరం గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించి చైర్మన్‌ను ఎన్నుకొనున్నట్లు ఎన్నకల అధికారి తెలిపారు. మొత్తం 2301 ఓటు హక్కు కలిగిన బ్యాంకు షేర్ హోల్డర్స్ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యం ఇవ్వండి



ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం

ప్రజాపక్షం/మోత్కూర్ : ప్రాథమిక పాఠశాల మోత్కూర్(అంగడి బజార్)లో ఒకటవ తరగతిలో నూతనంగా చేరిన, విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులచే అక్షర అభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందన్నారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలనువినియోగించుకోవాలనితల్లిదండ్రులను కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎం.డి.జమీలా, ఉపాధ్యాయులు కె.అరుణ, బి.లలిత, కె.సౌజన్య, అంగన్వాడీ టీచర్ శోభ, తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై శనివా రం జిల్లా కేంద్రంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో మహిళ శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్యం మాట్లాడుతూ మాల్‌లో పని చేసే మహిళలు లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలన్నారు. ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. సిఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ సతీష్, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది రేవతి, మహిళలు పాల్గొన్నారు.

## విత్తనాలు అందుబాటులో ఉన్నాయి



ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మండల కేంద్రంలోని రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆలేరు ఏడీఏ వేంకటేశ్వర రావు, ఏఓ దీప్తి ఉన్నారు. శనివారం దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సర పంటల విస్తీర్ణ వివరాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం సాగయ్యే పంటల విస్తీర్ణాన్ని అంచనా వేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం 12,100 ఎకరాలలో వరి పంట ప్రధానంగా, 4,735 ఎకరాలలో పత్తి పంట సాగవనున్నట్లు అంచనా వేశారు. ఈ పంటల విస్తీర్ణానికి సరిపడా ఎరువులు మరియు విత్తనాలని రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులును అధీకృత లైసెన్సు కలిగిన డీలర్ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, కొన్న తర్వాత బిల్లు రసీదును తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఎంఆర్‌పి ధరకి ఎక్కువ అమ్మినట్లుతే వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి చిత్రపటం



ప్రజాపక్షం/ఆలేరు : తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హైదరాబాదులోని ప్రజా భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఆలయ ఈవో భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం పూజలు

ప్రజాపక్షం/ఆలేరు : తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు ఆనందపడాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. శనివారం ఆలేరు మున్సిపల్ పరిధిలోని దుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ అధ్యక్షుడు వెంకటేష్, కౌన్సిలర్ రాములు, పత్తి వెంకటేష్, సరబ్ సంతోష్, పాసికంటి శ్రీనివాస్, జల్లి నర్సింహులు, జింకల భరత్, శివ, సంపత్, రవీంద్రనాథ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగలు తిరుగుతున్నారు.. అప్రమత్తంగా ఉండాలి

## తుర్కపల్లి ఎస్సై హెచ్చరిక

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** రాత్రి సమయాల్లో దొంగలు తిరుగుతున్నారని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ మండల ప్రజలను హెచ్చరించారు. హయత్ నగర్, శివారు రాచకొండ కమిషనరేట్ పరిసర ప్రాంతాల్లో రాత్రి పూట 'ధార్' అనే భయంకరమైన దొంగల ముఠా సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని, గ్యాంగ్లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఐదు నుంచి ఆ పైన వ్యక్తులు ముఠాగా ఏర్పడి, పట్టణ శివారు ప్రాంతాలు చిన్న చిన్న లాడ్జిల్లో తాత్కాలికంగా నివాసం ఉంటూ పగటి సమయంలో రెక్కీ నిర్వహించి తాళం వేసి ఉన్న ఇళ్లను గ్రామ శివారు ప్రాంతాల్లో నివసించే ఇళ్లను,గేటెడ్ కమ్యూనిటీలో నివసించే విల్లాలు, అపార్మెంట్లను టార్గెట్ చేసుకొని పగటి సమయంలో ఆటోలో తిరుగుతూ పరిశీలించి రాత్రి సమయంలో మెయిన్ గేట్ నుంచి రాకుండా కాంపౌండ్ వాళ్లు దూకి, ఇంటి మెయిన్ డోర్ కొట్టి డోర్ తీసిన తర్వాత ఇంట్లో ఉన్న వ్యక్తులపై దాడి చేసి ఇళ్లలో ఉన్న బంగారం నగలు ఇతర విలువైన వస్తువులు దోచుకొని వెళ్తున్నారని తెలిపారు. కావునా ప్రజలందరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ఎవరైనా రాత్రి పూట అనుమానాస్పదంగా తిరుగుతూ తలుపులు తడితే ఎట్టి పరిస్థితుల్లో తలుపు తీయకుండా డయల్ 100 కు, తుర్కపల్లి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి సమయాల్లో వచ్చిన వ్యక్తుల్ని కిటికీలోంచి చూసి,మీ కాలనీవాసులను అప్రమత్తం చేయాని, అలాగే మీఊళ్లో వేరే ప్రదేశం నుంచి వచ్చిన అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తుంటే ముందస్తుగా పోలీసు వారికి డయల్ 100 నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి




**ప్రజాపక్షం/భువనగిరి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శవర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్‌లో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినా గతం కంటే ప్రజా ఆదరణ తగ్గిందని సీట్లు తగ్గాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి పూనుకున్న మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇతర హామీలు వెంటనే అమలు చేయాలని, ప్రజా ఉద్యమాలను తీవ్ర తరం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లాకార్యదర్శివర్గసభ్యులుమంగ నరసింహ, మాటూరి బాలరాజు, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:**మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రియాల 2023/24 పదవ తరగతిలో పథమ, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో శనివారం మాజి సర్పంచ్ బండి కృష్ణ మెమోంటోతో పాటు నగదు బహుమతి ప్రధానం చేస్తూ ప్లేట్స్, పండ్లు పంపిణీ చేశారు. హెచ్ఎం గురునాథం, ఉపాధ్యయులు, గ్రామ పెద్దలు ఎర్ర వెంకటేష్, పెద్దిరెడ్డి యాదగిరి, బండి రవి, గడ్డం చంద్రశేఖర్, బీమాగోని రాజారాం, గడ్డం శెట్టి, బండి గోవర్ధన్, రెవల్లీ అశోక్, కుమ్మరి బుచ్చిబాబు, తోట లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి సన్నిధిలో..



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని కొండమడుగు గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న పెద్దమ్మతల్లి ఆరో వార్షిక బోనాల పండుగ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం ఆలయ చైర్మన్ అరిగే వెంకటేష్, మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్యలు ఎంపీ రాజేందర్‌ను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెంట బోయిన రాము, కనుకబోయిన నాగరాజు, కనకబోయిన గోపాల్, ఆరుముళ్ళ జహంగీర్, భువనగిరి బాలరాజు, పొన్నం మహేష్, రాజ మల్లేష్, బాబు పాల్గొన్నారు.

## రాయరావుపేటలో హరితహారం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** స్టేట్ స్ట్రీట్ ఫౌండేషన్ మోటివేషన్ ఇండియా మరియు సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రాయరావుపేట గ్రామంలో హరితర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు గుట్టల ప్రాంతంలో ఐదు వేల మొక్కలను నాటారు. సీతాఫలం నేరేడు సపోటా మర్రి రాగి వివిధ రకాల మొక్కలను నాటారు.

## భాషా పండితుల పదోన్నతుల పట్ల హర్షాతిరేకం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల పట్ల రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర నాయకులు జి.విశ్వరూపం, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు కొరటికంటి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు దశబ్దాల కల నెరవేరిందన్నారు. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులు 10,489 పోస్టులు మంజూరి కావడంతో తెలంగాణ రాష్ట్రములో పని చేయుచున్న భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయులు పదోన్నతి పొందుతున్నారని తెలిపారు. సుప్రీం కోర్టులో ఎస్జిటిలు వేసిన కేసు డిస్మిస్ కావడంతో రాష్ట్రంలో రెండు జోన్లలో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎలాంటి ఆటంకాలు లేకుండా స్కూల్ అసిస్టెంట్‌లు, ఫిజికల్ డైరెక్టర్లుగా పదోన్నతి పొందబోవుచున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, వివిధ రాష్ట్ర సంఘాల నాయకులకు, విద్యాశాఖ అధికారులు అందరికి ధన్యవాదములు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి, రఘురామ్ రెడ్డి, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భూమాండ్ల సత్యనారాయణ, కంబాలపల్లి కృష్ణయ్య, ఆచంట భాగ్యశ్రీ, అండాలు, సుల్తానా, రేణుక తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో నూతన చిహ్నం ఉండాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సందెల మహేష్ మహారాజ్ డిమాండ్ చేశారు. ధర్మసమాజ్ పార్టీ తరఫున ప్రభుత్వానికి పలు సూచనలు చేస్తూ, ప్రతిపాదన నమునా చిత్రాన్ని ఆమోదించాలని శుక్రవారం భువనగిరి మండల తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ధర్మ సమాజ్ పార్టీ నమూనా ప్రతిపాదన చిత్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఉస్మానియా యూనివర్సిటీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండగ సాయన్న, సమ్మక్క సారలక్క చిత్రాలు ఉన్నాయని తెలిపారు. అణగారిన వర్గాల పోరాట యోధుల స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ మహనీయులను చిహ్నంలో పొందుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెలువర్తి శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూలు విద్యార్థులకు ఉపకార వేతనం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:**జాతీయ ఉపకార వేతనం పొందేందుకు పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ప్రకటించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఎంట్రెన్స్ ఫలితాలలో ఐదుగురు విద్యార్థులు ఎస్.దీక్షితా కుమారి, బి.సిరి, బి.ప్రళవి, డి.అక్షయ, జి.చందనలు ఉపకార వేతనాన్ని పొందేందుకు సత్తా చాటారు. ప్రతి సంవత్సరం 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఈ ఎంట్రన్స్‌లో ఇప్పటివరకు 42 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు. ఎన్ఎంఎంఎస్ లో ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు రూ.48 వేలు లబ్ది చేకూరుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఏటా విద్యార్థులు ప్రతిభను చాటి జాతీయ ఉపకార వేతనం పొందేందుకు అర్హత సాధిస్తున్నందుకు పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అర్బన్‌కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తాం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణ అర్బన్ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక అర్బన్ కాలనీలో మురికి కాల్వను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.24 లక్షలతో మురికి కాల్వ పనులు చేపట్టుటకు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కాల్వ పూర్తి అయితే అర్బన్ కాలనీలో ఉన్న మూడు వార్డుల మురికి కాల్వ సమస్య తీరుతుందన్నారు. పనులు చేపట్టడం కోసం చర్యలు తీసుకుంటామని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్, రాజు, బాలు, గౌస్, సందీప్, నర్సిరెడ్డి, మున్సిపల్ ఏఈ కొండల్ రావు, కాంట్రాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గుడి విధ్వంసకారులపై చర్యలేవి?



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** స్థానిక భారత్ థియేటర్ ముందు మీనా నగర్‌లో ఉప్పలమ్మ గుడిని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఉప్పలమ్మ గుడి వద్ద హిందూ సంఘాల ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుడిని ధ్వంసం చేసిన దుండగులను పోలీసులు త్వరగా పట్టుకొని అరెస్టు చేయాలని, లేకపక్షంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు వెలువత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి పట్టణ అధ్యక్షులు కేమోజు మల్లికార్జున్, పోలా శ్రీనివాస్ గుప్తా, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నాపురం శ్రీశైలం, నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, పూస శ్రీనివాస్, దేవరకొండ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.